క్లుప్తంగా

క్రీస్తు బోధనలతో ప్రపంచ శాంతి

ఆత్రేయపురం: ప్రపంచ శాంతికి ఏసుక్రీస్తు బోధనలు అవసరమని కొత్తపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. ఉచ్చిలి గ్రామంలో కల్వరి పెంతుకోస్తు మందిరంలో జరుగుతున్న ఉపవాస కూడికల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. క్రీస్తు బోధనలు మాన వాళికి అనుసరణీయమన్నారు. తన హయాం లో నియోజకవర్గంలో 42 చర్చిలు నిర్మించా మన్నారు. లోక రక్షకుడిగా క్రీస్తు జననం ద్వారా ప్రపంచ మానవాళికి శాంతి సమాధానాలు లభించాయన్నారు.

భగవంతుని ధ్యానంతో మోక్షం

అంబాజీపేట: భగవంతుని కృప కోసం ధ్యానం చేయడం ద్వారా మోక్షం మార్గం సిద్ధిస్తుందని నంబూరు చంద్రకాశీప్రసాద్ మాతాజీ, కాశీవన ఆశ్రమానికి చెందిన శ్రీనివాస రామానుజదాసు భక్తులకు వివరించారు. అంబాజీపేట పెద్ద వీధిలోని ఏవీఆర్ గ్రాండ్ ఏసీ కల్యాణ మండపం లో రెండో రోజు గురువారం శ్రీమద్భాగవత ప్రవచనాలు కొనసాగించారు.

భవన నిర్మాణానికి విరాళాలు

ఆత్రేయపురం: వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద నిత్యాన్నదాన పథక భవన నిర్మాణానికి భక్తుల నుంచి భారీగా విరాళాలు అందుతున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ రుద్రరాజు రమేష్‌రాజు, ఈఓ ముదునూరి సత్యనారాయణరాజు తెలిపారు. రావులపాలే నికి చెందిన డి.భాస్కర నారాయణమూర్తి, వెం కట దుర్గాభవానీ దంపతులు రూ.10 వేలు, రాజమహేంద్రవరానికి చెందిన డి.శ్రీలక్ష్మీకు సుమ రూ.10,116 అందించారన్నారు.

రోడ్ల అభివృద్ధికి ప్రాధాన్యం

మామిడికుదురు: గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని ఎంపీపీ కుసుమ వనజకుమారి అన్నారు. ఈదరాడ చాకిరేవు చెరువుగట్టు ప్రాంతంలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.5 లక్షలతో సీసీ రోడ్డుకు గురువారం శంకుస్థాపన చేశారు. సర్పంచ్ చుట్టుగుళ్ల లక్ష్మి, వైఎస్సార్ సీపీ నేతలు యెరు బండి సూరిబాబు, యెరుబండి సత్యనారా యణ మూర్తి, సత్యనారాయణ పాల్గొన్నారు.

పాఠశాలకు చేయూత

సఖినేటిపల్లి: రామేశ్వరం జెడ్పీ ఉన్నత పాఠశా లకు ఎన్నారై, కత్తర్ వైఎస్సార్ సీపీ కన్వీనర్ దొం డపాటి శశికిరణ్ రూ.25 వేలు ఇటీవల అంద జేశారు. ఆ మొత్తంతో స్కూల్‌లో డిజిటల్ లైబ్రరీ కోసం కంప్యూటర్, ప్రింటర్ కొనుగోలు చేశారు. వీటిని శశికిరణ్ తల్లి జెడ్పీటీసీ దొండపాటి అన్న పూర్ణ చేతుల మీదుగా గురువారం ప్రారంభిం చారు. హెచ్‌ఎం మధిర శ్రీనివాసు, విద్యా కమిటీ చైర్మన్ కిరణ్మయ్, వైఎస్సార్ సీపీ మండల ఉపా ధ్యక్షురాలు పెదపాటి నాగమణి పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు న్యాయం

రాజోలు: అన్ని సామాజిక వర్గాలకు ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి న్యాయం చేశారని ఎమ్మార్పీఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు తెన్నేటి కిశోర్ అన్నారు. స్థానిక పాత బస్టాండ్ సమీపంలో అంతర్వేది ఆలయ నిర్మాత కొపనాతి కృష్ణమ్మ విగ్రహానికి ఆయన పూల మాల వేసి నివాళులర్పించారు.

ఉపాధ్యాయులకు సత్కారం

పి.గన్నవరం: పోతవరం ప్రాథమిక పాఠశా లలో హెచ్‌ఎం కత్తుల ఆనందరావు సౌజన్యం తో రాష్ట్ర, జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయు లను గురువారం సత్కరించారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు కంభంపాటి సూర్యనారా యణ మూర్తి, రాష్ట్ర ఉత్తమ బోధనోపకరణాల తయారీ అవార్డు గ్రహీత సీహెచ్ భాగ్య వరల క్ష్మి, జిల్లా అవార్డు గ్రహీతలు బీహెచ్ఎస్ మల్లి కార్జునరావు, పి.సత్యవతిలకు ఎంఈఓ-2 చిం తా వీరభద్రం జ్ఞాపికలు అందించారు.

నేడు విద్యుత్ అంతరాయం

పి.గన్నవరం: స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్‌కు వచ్చే 11 కేవీ లైన్ మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ విద్యుత్ సర ఫరా నిలిపివేస్తున్నట్టు ఏఈ ఆనందరాజు తెలి పారు. ముంగండ, ముంగండపాలెం, ముం జవరం, ఆర్.ఏనుగుపల్లి, వై.కొత్తపల్లి గ్రామా లకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

ఐరన్ సిరప్స్ పంపిణీ

ఆలమూరు: మండలంలోని 39 ఎంపీపీ పాఠశా లల్లో విద్యార్థులకు గురువారం ఐరన్ సిరప్ అం దజేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎని మియా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా చొప్పెల్ల, పెదపళ్ల పీహెచ్‌సీ వైద్యాధికారులు ఎం .సుమలత, పి.భవానీశంకర్ ఆధ్వర్యంలో వైద్యా రోగ్య సిబ్బంది పాఠశాలలకు వెళ్లి ఆరు నెలల నుంచి ఐదేళ్ల లోపు చిన్నారులకు ఈ డ్రాప్స్‌ను పంపిణీ చేశారు. హెల్త్ ఎడ్యుకేటర్లు కె.జ్యోతికు మార్, ఏవీవీ రాజా, ఎంపీహెచ్‌ఈఓ బి.సూర్యనారాయణ, సూపర్‌వైజర్లు ఎం.శ్రీనివా సరావు, పి.శివప్రసాద్, పి.ఉమ పాల్గొన్నారు.

రూ.5 వేల జరిమానా

ఆత్రేయపురం: బొబ్బర్లంక వద్ద అనుమతులు లేకుండా జేసీబీతో ఇసుక లారీలో ఎగుమతి చేస్తుండగా స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై కిరణ్‌కుమార్ తెలిపారు. లారీని తహసీల్దార్ కార్యాలయానికి తరలించగా రూ.5 వేల జరి మానా విధించారన్నారు.

నలుగురి అరెస్ట్

రాజోలు: యానాం నుంచి మద్యం తరలిస్తున్న పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన నలుగురిని అరెస్ట్ చేశామని రాజోలు ఎస్ఈబీ అధికారి రఘు గురువారం తెలిపారు. భీమవరానికి చెం దిన ముగ్గురు, కాజా గ్రామానికి చెందిన ఒక వ్యక్తిని శివకోడు లాకు వద్ద అదుపులోకి తీసుకుని సుమారు రూ. 45 వేల విలువ చేసే మద్యం సీసాలు, కారు, రెండు ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు.



శిబిరంలో అందిస్తున్న సేవలను పరిశీలిస్తున్న కలెక్టర్ హిమాన్షుశుక్లా, ఎమ్మెల్యే చిట్టిబాబు



రామేశ్వరంలో జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వరప్రసాదరావు



కె.పెదపూడిలో రోగులకు మందులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ వెంకటేశ్వరరావు



బిళ్లకుర్రు శిబిరంలో మందులు అందిస్తున్న ఎంపీపీ గంగాధరరావు

మీ ఆరోగ్య భద్రత.. మా నిబద్ధత

- జగనన్న ఆరోగ్య సురక్షతో మేలు
- కొత్తపేట ఎమ్మెల్యే , ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి



ర్యాలిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో మందులు అందజేస్తున్న ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి

ఆత్రేయపురం: పేదల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తుందని, ఇందులో భాగంగానే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తూ ప్రతి ఇంటికీ సీఎం జగన్ పెద్ద కొడుకులా మారారని కొత్తపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. గురువారం ర్యాలి గ్రామంలో జగ నన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలిత రూ.35 లక్షలతో నిర్మించిన ర్యాలి-1 సచివాలయ భవనం, రూ 1.78 కోట్లతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారం భించారు. అనంతరం జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా అంగన్‌వాడీల ఆధ్వర్యంలో పౌష్టికాహార ప్రదర్శన, హెల్ప్ డెస్క్, స్పాట్ రిజిస్ట్రేషన్ డెస్క్ తదితర విభాగాలను ఆయన పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ర్యాలి ప్రజల చిరుకాల కోరికైన ప్రభుత్వ ఆసుపత్రి భవనాన్ని ప్రారంభిం చడం సంతోషంగా ఉందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా అవసరమైన వారికి ఉచితంగా ల్యాబ్ పరీక్షలు నిర్వహించడం, స్పెషలిస్ట్ డాక్టర్ల ద్వారా వైద్యం అందించి మందులు పంపిణీ చేస్తున్నా మన్నారు. సాంకేతిక కారణాలతో గతంలో వైఎ స్సార్ ఆసరా లబ్ధి పొందని 7 గ్రూపులకు సుమారు రూ.15 లక్షలను అందజేశారు. ఆర్డీఓ ఎం.ముక్కం టి, ఎంపీపీ కుండ అన్నపూర్ణ, జెడ్పీటీసీ బోణం సాయిబాబు, వైఎస్సార్ సీపీ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కప్పల శ్రీధర్, మండల పార్టీ కన్వీనర్ కనుమూరి శ్రీనివాసరాజు, ఎంపీడీఓ నాతిబుజ్జి, తహసీల్దార్ డీవీఎస్ అనిల్‌కుమార్, వైద్యులు సుమలత, సునీత, సీడీపీఓ శారద పాల్గొన్నారు.

- రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ ఆనందంగా జీవించాల నేదే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ మార్గన గంగాధరరావు, జెడ్పీటీసీ గూడపాటి రమాదేవి అన్నారు. బిళ్లకుర్రులో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ నెల్లి లక్ష్మీప తిరావు అధ్యక్షతన సభ జరిగింది.

రావులపాలెం: ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్య క్రమాన్ని నిర్వహిస్తుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. గోపాలపురం సచివాలయం -2 పరిధిలో ఈ కార్యక్రమాన్ని స్థానిక సీతారామా రెడ్ల కల్యాణ మండపంలో నిర్వహించారు. దీనిని జగ్గిరెడ్డి పరిశీలించి వృద్ధులకు మందులు అందజే శారు. మొత్తం 356 మందికి వైద్య సేవలు అందిం చినట్టు ఎంపీడీఓ రాజేంద్రప్రసాద్ తెలిపారు.

శానపల్లిలంకలో..

అయినవిల్లి: మండలంలోని శానపల్లిలంక గ్రామం లో గురువారం జరిగిన జగనన్న ఆరోగ్య శిబిరాన్ని కలెక్టర్ హిమాన్షుశుక్లా, ఎమ్మెల్యే కొండేటి చిట్టి బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ప్రతీ పేదవాడు ఆరోగ్యంతో జీవిం చాలని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలి పారు. క్యాంపులో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీ లించారు. రోగులకు ఏ ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి ఎన్.సు నీల్‌కు సూచించారు. రోగులను కలిసి వైద్యులు అం దిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. 552 మంది రోగులను పరీక్షించిన వైద్యులు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. డీఎంఅండ్ఓ దుర్గారా వుదొర, అడిషినల్ డీఎం అండ్‌హెచ్ఓ భరతలక్ష్మి, ఎంపీడీఓ శ్రీవెంకటాచార్య, తహసీల్దార్ సీహెచ్ లక్ష్మమ్మ పాల్గొన్నారు.

మామిడికుదురు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహ న్‌రెడ్డి ప్రజల సంపూర్ణ ఆరోగ్యానికి ఎన్నో కార్యక్ర మాలు అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే కొండేటి చిట్టి బాబు అన్నారు. బి.దొడ్డవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ చెల్లుబోయిన రామ శివసుబ్ర హ్మణ్యం అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా నెలలో రెండు పర్యాయాలు ప్రతి గ్రామంలో వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని చెప్పారు. జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా వివిధ రం గాలకు చెందిన నిపుణులైన వైద్యులను గ్రామీణ ప్రాంతాలకు పంపించి వైద్య సేవలందించడం గర్వకారణమన్నారు. ఐసీడీఎస్ సీడీపీఓ వై.విజయ శ్రీ, ఎంపీటీసీ వాసంశెట్టి వెంకటరమణ, ఎంపీడీఓ కె.వెంకటేశ్వరరావు, తహసీల్దార్ రియాజ్ హుస్సేన్, పీహెచ్‌సీ వైద్యాధికారి కె.స్వర్ణలత పాల్గొన్నారు.

వైద్య శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

సఖినేటిపల్లి: రామేశ్వరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటైన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు పరిశీ లించారు. రోగులకు వైద్య సిబ్బంది అందజేస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. శిబిరంలో స్పాట్ రిజిస్ట్రేషన్ కౌంటర్ వద్ద వైద్య సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలందరికీ మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహ న్‌రెడ్డి పనిచేస్తున్నారన్నారు. అనంతరం జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లను పంపిణీ చేశారు. సర్పంచ్ కట్టా ఉమామహేశ్వరరావు, జెడ్పీటీసీ దొండపాటి అన్నపూర్ణ, ఎంపీడీఓ జి.భీమారావు, తహసీల్దార్ వై.రామకుమారి, ఎంపీపీ వీరా మల్లిబాబు, నెడ్ క్యాప్ డైరెక్టర్ పాటి శివకుమార్, పార్టీ మండల ప్రెసిడెంట్ కుసుమ చంద్రశేఖర్, వైస్ ప్రెసిడెంట్ పెదపాటి నాగమణి పాల్గొన్నారు. అనంతరం అం తర్వేది దేవస్థానంలో డిజిటల్ లైబ్రరీ భవనానికి ఎమ్మెల్యే వరప్రసాదరావు శంకుస్థాపన చేశారు.

అంబాజీపేట: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్ర మాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎం పీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, డీఎల్‌డీఓ ఎం.ప్ర భాకర్ అన్నారు. కె.పెదపూడిలో డిప్యూటీ తహసీ ల్దార్ పి.నాగపద్మలక్ష్మి, ఎంపీడీఓ కె.సత్యనారా యణ పర్యవేక్షణలో సర్పంచ్ బీర శాంతి అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సచివాలయ పరిధిలో 3,009 మంది జనాభా ఉండగా వైద్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి వైద్య పరీక్షలు చేసి 876 మందికి వివిధ లోపాలను గుర్తించి కూపన్లు ఇచ్చా రని, వారందరికీ ఈ శిబిరంలో పరీక్షలు నిర్వహిం చామన్నారు. సొసైటీ అధ్యక్షులు దొమ్మేటి సత్యమో హన్, నందుల ఆదినారాయణ పాల్గొన్నారు.

పేదలకు వరం జగనన్న ఆరోగ్య సురక్ష

మలికిపురం: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలకు వరంలాంటిదని పల్లిపాలెం సర్పంచ్ పెచ్చెట్టి నరసింహస్వామి అన్నారు. పల్లిపాలెంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం జరిగింది. లక్కవరం పీహెచ్‌సీ వైద్యాధికారి ఎస్.క్రాంతికిరణ్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. తహసీల్దార్ ఎల్.నర సింహారావు, ఎంపీడీఓ ముత్యం వీరాస్వామి నాయుడు, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నల్లి శివకుమార్, నియోజకవర్గ జేఏసీ కన్వీనర్ చింతా రాజబాబు పాల్గొన్నారు.

ఆలమూరు: రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చి దిద్దే లక్ష్యంతో సీఎం జగన్ ముందుకు సాగుతు న్నారని ఆలమూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యనమదల నాగేశ్వరరావు, సర్పంచ్ యు.ల క్ష్మీమానిక అన్నారు. మడికి గ్రామ సచివాలయం-2 పరిధిలో తహసీల్దార్ ఐపీ శెట్టి, ఎంపీడీవో కె.జాన్ లింకన్ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం ఏర్పాటైంది. అమలాపురం కిమ్స్ ఆస్పత్రికి చెందిన ప్రత్యేక వైద్య నిపుణులు మౌళి, పి.వసంతలక్ష్మి, అరు ణతో పాటు స్థానిక వైద్యులు 318 మందికి సేవలు అందించి, 105 రకాల మందులను ఉచితంగా అంద జేశారు. అంగన్‌వాడీ సిబ్బంది ఏర్పాటు చేసిన 27 రకాల పౌష్టికాహార వంటకాలు, పండ్లు ప్రధాన ఆకర్ష ణగా నిలిచాయి. పంచాయతీ ఈఓ కె.మోక్షాంజలి, హెల్త్ ఎడ్యుకేటర్లు కె జ్యోతి కుమార్, ఏవీవీ రాజా, ఎంపీహెచ్‌ఈఓ బి.సూర్యనారాయణ పాల్గొన్నారు.

పి.గన్నవరం: కుందాలపల్లి సచివాలయం వద్ద సురక్ష వైద్య శిబిరాన్ని సర్పంచ్ పప్పుల శ్రీనివాస రావు ప్రారంభించారు. నాగుల్లంక పీహెచ్‌సీ వైద్యా ధికారి వై.శ్రీవల్లి, వైద్య నిపుణులు పాల్గొని మొత్తం 335 మందికి వైద్య సేవలు అందించారు.

రాజోలు: చింతలపల్లి సచివాలయం పరిధి స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని నిర్వహించారు. పీహెచ్‌సీ వైద్యాధికారి ఫణికిరణ్ ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని సర్పంచ్ మట్టా ప్రసన్నకుమారి ప్రారంభించారు. సుమారు 400 మంది రోగులకు వైద్య పరీక్షలు చేశారు. జెడ్పీటీసీ మట్టా శైలజ పాల్గొన్నారు.

మహ్మద్ ప్రవక్త బోధనలు మార్గదర్శకం

ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డి



కొత్తపేట మసీదులో ప్రార్థనలు చేస్తున్న ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డి

కొత్తపేట: మానవాళికి మహ్మద్ ప్రవక్త బోధనలు మార్గదర్శకమని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గి రెడ్డి అన్నారు. గత నెల 29న మహ్మద్ ప్రవక్త జన్మ దినం పురస్కరించుకుని బుధవారం రాత్రి స్థానిక కమ్మిరెడ్డిపాలెం మసీదులో మసీదు, షాదీఖానా కమిటీ అధ్యక్షుడు షేక్ ఖాజాబాబు, ముస్లిం పెద్దల ఆధ్వర్యంలో 'మిలాద్ ఉన్ నబీ' కార్యక్రమం నిర్వ హించారు. ఎమ్మెల్యే జగ్గిరెడ్డి, జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్ జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ ఖాదర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముస్లింలతో కలిసి జగ్గిరెడ్డి ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అల్లాహ్ దీవెనలతో అంద రికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో నాడు వైఎస్ రాజశేఖరరెడ్డి, తరువాత ఆయన తనయుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయక త్వాలను ముస్లింలు సమష్టిగా బలపర్చారన్నారు. నియోజకవర్గంలో తనకు ముస్లింలు అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. అన్ని విషయా ల్లోనూ ముస్లింలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా ప్రజా సంక్షేమ పాలన సాగిస్తున్న జగన్‌మోహన్‌రె డ్డికి రానున్న రోజుల్లో అందరూ సంపూర్ణ మద్ద తునిచ్చి మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. అనంతరం ముస్లింలతో కలసి సహపంక్తి భోజ నాలు చేశారు. గొల్లపల్లి డేవిడ్‌రాజు, ఎంపీపీ మార్గన గంగాధరరావు, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు ముత్యాల వీరభద్రరావు, సర్పంచులు నెల్లి లక్ష్మీపతిరావు, రెడ్డి చంటి, గ్రామ పార్టీ అధ్య క్షుడు సలాది బ్రహ్మాజీ, మండల ముస్లిం మైనార్టీ నాయకుడు షేక్ గౌస్, జిల్లా వక్ఫ్ బోర్డు సభ్యుడు మహ్మద్ హరుణ్, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు షేక్ బడేమియా తదితరులు పాల్గొన్నారు.

చిరు ధాన్యాలతో ఆరోగ్యం



అంబాజీపేటలో పౌష్టికాహారంపై అవగాహన కార్యక్రమంలో ఎంపీపీ, డీఎల్‌డీఓ

అంబాజీపేట: చిరు ధాన్యాలు, ఆకుకూరలతో సం పూర్ణ ఆరోగ్యంగా ఉంటామని డీఎల్‌డీఓ ఎం.ప్రభా కర్, ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం కె.పెదపూడి జెడ్పీ హైస్కూల్ వద్ద అం గన్‌వాడీ సూపర్‌వైజర్ ఎంవీఎస్‌వీ మహాలక్ష్మి పర్యవేక్షణలో అంగన్‌వాడీ టీచర్ల ఆధ్వర్యంలో పౌష్టి కాహారంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోషక విలువలున్న ఆహారంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. వైస్ ఎంపీపీ నేతల నాగరా జు, సొసైటీ అధ్యక్షుడు దొమ్మేటి సత్యమోహన్, చిం తపల్లి వెంకటేశ్వరరావు, అంబటి శ్రీను, వాసర్ల మరిడి, ఉందుర్తి ఆనందబాబు, బీర రావులు, కుడుపూడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'జగనన్న గోరుముద్ద'లో అలసత్వం వద్దు

అంబాజీపేట: ప్రభుత్వ పాఠశాలల్లో జగనన్న గోరు ముద్ద పథకం అమలులో అలసత్వం ప్రదర్శించ వద్దని ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం కె.పెదపూడి ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఎంఈఓ మోకా ప్రకా ష్, ఎంపీపీ వెంకటేశ్వరరావు గురువారం పరిశీలిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంట చేసే ప్రాంతాన్ని శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. రుచికరంగా ఉండేలా వంటలు తయారు చేయాల న్నారు. అనంతరం నాడు- నేడు పథకంలో అభివృ ద్ధి చేసిన పాఠశాల, తరగతి గదులను పరిశీలిం చారు. సొసైటీ అధ్యక్షుడు దొమ్మేటి సత్యమోహన్, నందుల ఆదినారాయణ, పీఏసీ చైర్మన్ అంబటి శ్రీను, వైస్ ఎంపీపీ నేతల నాగరాజు, వాసర్ల మరిడి, చింతపల్లి వెంకటేశ్వరరావు, ఉందుర్తి ఆనం దరావు, బీర రావులు, కుడుపూడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు ప్రోత్సాహం

మలికిపురం: లక్కవరంలోని కెనరా బ్యాంక్ పేద విద్యార్థినులకు ప్రోత్సాహం అందించింది. 5 నుం చి 10వ తరగతి వరకూ ఆరుగురు ఎస్సీ, ఎస్టీ విద్యార్థినులకు విద్యా దీవెన ప్రోత్సాహంగా రూ.22,500 గురువారం అందజేసింది. ఆ బ్యాంకు ఆవరణలో కెనరా బ్యాంక్ ఫౌండర్, లక్కవరం చాం బర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు రుద్రరాజు గోపాలకృ ష్ణంరాజు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. బ్యాంక్ మేనేజర్ షణ్ముఖ సంతోష్ మాట్లాడుతూ ఖాతాదారులకు సిబ్బంది సహకారంతో మెరుగైన సేవలు అందిస్తున్నామన్నారు. బ్యాంక్ సిబ్బంది, గూడపల్లి సర్పంచ్ సుందర తాతాజీ, లక్కవరం పంచాయతీ కార్యదర్శి అబ్బాస్, పలచోళ్ల రాం బాబు, దూది సాయిబాబు, యాతం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

8న శెట్టిబలిజ అభ్యుదయ సంఘ సమావేశం

అంబాజీపేట: శ్రీవిజయ భేతాళస్వామి ఉత్సవా లకు కలశస్థాపనపై 8న అంబాజీపేట, మాచవరం శెట్టిబలిజ అభ్యుదయ సంక్షేమ సంఘ సమావేశం నిర్వహించనున్నట్లు సంఘ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమం అంబాజీపేట సంఘ భవనం వద్ద ఉదయం 9 గంటలకు జరుగుతుందన్నారు.

వైజాగ్ వెళ్లి.. పింఛను ఇచ్చి

ఆత్రేయపురం: పులిదిండికి చెందిన కనుమూరి సత్యనారాయణరాజు కొన్ని రోజులుగా ఆరోగ్య సమస్యలతో వైజాగ్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అక్కడకు వలంటీర్ అనూష వెళ్లి పింఛను ఇచ్చింది.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ఆత్రేయపురం: జగనన్న ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ప్రభుత్వ విప్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. గురువారం ర్యాలి గ్రామంలో జెడ్పీటీసీ బోణం సాయిబాబు, వైఎ స్సార్ సీపీ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కప్పల శ్రీధర్, రూరల్ బ్యాంక్ అధ్యక్షుడు పేర్చేర్ల కృష్ణంరాజు, కోఆ ప్షన్ సభ్యుడు పీఎస్‌రెడ్డి జయపాల్, శ్రీజగన్మోహనీకే శవ స్వామి ఆలయ మాజీ చైర్మన్ పెన్మెత్స సత్యనారా యణరాజు, వాడపల్లి దేవస్థానం డైరెక్టర్ మెర్ల వెంకటే శ్వరరావు, మాజీ ఎంపీటీసీ ఈలి శ్రీరామచంద్రమూర్తి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్య క్రమం నిర్వహించారు. పలువురు సమస్యలను తెల పగా వాటిని పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చారని ఆయన తెలి పారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కనుమూరి శ్రీనివాసరాజు, ఎంపీపీ కుండ అన్నపూర్ణ పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

మామిడికుదురు: గడప గడపకూ మన ప్రభుత్వం ద్వారా మంజూరైన రూ.40 లక్షలతో నగరం గ్రామంలో చేపట్టిన సిమెంట్ కాంక్రీట్ రోడ్ల పనులను వైఎస్సార్ సీపీ నేతలు గురువారం పరిశీ లించారు. ఎంపీటీసీ జాలెం అనూష, ఉప సర్పంచ్ అన్వర్‌తాహిర్ హుస్సేన్, వార్డు సభ్యులు తవిటికి లక్ష్మి, కడలి రమేష్, జేసీఎస్ కన్వీనర్ మట్టా సునీ ల్‌లు ఈ పనులను పరిశీలించారు. ఎమ్మెల్యే కొం డేటి చిట్టిబాబు చొరవతో సుదీర్ఘ కాలం నుంచి పెం డింగ్‌లో ఉన్న పలు సమస్యలు పరిష్కారానికి నోచు కున్నాయని చెప్పారు. పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కడలి శ్రీనివాస్, జాలెం కృష్ణారావు పాల్గొన్నారు.

రేపు సాగు రైతుల సమావేశం

సఖినేటిపల్లి: అంతర్వేది దేవస్థానం ప్రాంగణంలో 7న లక్ష్మీనృసింహుని, నీలకంఠేశ్వరస్వామి దేవస్థానాలకు సంబంధించి భూముల సాగు రైతులతో శిస్తుల పెం పుపై ఆర్డీఓ ఎస్.వసంతరాయుడు సమావేశం నిర్వహి స్తారు. గురువారం ఈ విషయాన్ని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ వీ.సత్యనారాయణ చెప్పారు. అంతర్వేది, శృంగవరప్పాడు, కేశవదాసుపాలెం, గొంది గ్రామాల్లో పైదేవస్థానాలకు చెందిన భూముల శిస్తుల కాలప రిమితి ముగిసిన తరుణంలో ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. ఆయా గ్రామాల సాగు రైతులు హాజరు కావాలని కోరారు.

పనులు గుర్తించాలి

పి.గన్నవరం: ఉపాధి పథకంలో గ్రామాల్లో వచ్చే ఏడాది చేపట్టాల్సిన పనులను గుర్తించాలని డ్వామా ఏపీడీ జి.కవిత ఆదేశించారు. పి.గన్నవరంలోని క్లస్టర్ కార్యాలయంలో గురువారం ఎనిమిది మండలాల సిబ్బందికి ఉపాధి పనుల ఎంపికపై శిక్షణ ఇచ్చారు.

విద్యార్థులకు అభినందన పత్రాలు

కొత్తపేట: కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ఆన్‌లైన్ ×పరీక్షా పే చర్చ-23₹ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ప్రియదర్శినీ బాలవిహార్ విద్యార్థులు అభినందన పత్రాలు అందుకున్నారు. జనవరి 27న ఆన్‌లైన్ ద్వారా వివిధ అంశాలపై నిర్వహించిన 'పరీక్షా పే చర్చ'లో ప్రియదర్శినీ విద్యార్థులు వ్యాసాలను పొం దుపరిచారు. ఇందులో కె.తేజసాయి నరసింహ, యు.గౌతం వెంకటకృష్ణ, వి.మణికంఠతేజ (10వ తర గతి), ఎస్.అభిరామ్‌సంతోష్, టి.త్రిపురలక్ష్మి (ఇంట ర్)కు ప్రధానమంత్రి సంతకంతో అభినందిస్తూ ఉత్త రాలు వచ్చాయని ప్రియదర్శినీ కరస్పాండెంట్ ఏబీసీ దేవ్ గురువారం తెలిపారు.

బీసీలకు అండగా సీఎం జగన్



ఎమ్మెల్సీ కుడుపూడిని అభినందిస్తున్న గెద్దాడ నాగేశ్వరరావు, వైఎస్సార్ సీపీ నాయకులు

మలికిపురం: సీఎం జగన్ ప్రభుత్వం బీసీలకు అం డగా ఉంటుందని ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారా యణరావు అన్నారు. గురువారం మలికిపురం విచ్చేసిన ఆయనను స్థానిక వైఎస్సార్ సీపీ, బీసీ నాయకులు మర్యాద పూర్వకంగా కలసి పుష్పగు చ్ఛాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రగతిలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం కీలక భూమిక పోషిస్తుందని అన్నారు. అన్ని వర్గాలకూ ప్రభుత్వ ఫలాలు అందాలన్న దృఢ సంకల్పంతో సీఎం జగన్ ప్రణాళికాబద్ధంగా పథ కాలు అమలు చేస్తున్నారన్నారు. అందుకే వచ్చే ఎన్నికల్లోనూ సీఎంగా జగన్‌నే ఎన్నుకుందామని కుడుపూడి పిలుపునిచ్చారు. డాక్టర్ గెద్దాడ నాగేశ్వర రావు, బీసీ సాధికార సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుబ్బల బాబ్జి, రాజోలు తాలూకా శెట్టిబలిజ సం ఘ అధ్యక్షుడు దొమ్మేటి ఉమ, నాయకులు గెద్దం తులసీభాస్కరరావు, సొసైటీ చైర్మన్ చెల్లుబోయిన బుచ్చియ్య మాష్టారు తదితరులు పాల్గొన్నారు.

ఆదరణ చూసి ఓర్వలేకే విమర్శలు

- ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి
- వైఎస్సార్ సీపీలోకి భారీ చేరికలు



వైఎస్సార్ సీపీలో చేరిన వారికి పార్టీ కండవాలు వేస్తున్న ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి

ఆత్రేయపురం: వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలనకు వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకే ప్రతిపక్షాలు విమ ర్శలు చేస్తున్నాయని కొత్తపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. గురువారం ర్యాలిలో టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి భారీగా చేరికలు జరిగాయి. టీడీపీ నుంచి మందపాక సత్తియ్య, పాటి సూరిబాబు, రాంబాబు, నరుకుల సత్తిబాబు, శ్రీను, పెద్ద శ్రీను, మెర్ల లక్ష్మణరావు, సాయి తదితరులు జెడ్పీటీసీ బోణం సాయిబాబు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జగ్గిరెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండవాలు వేసి ఆహ్వానించారు. ఎమ్మెల్యే జగ్గి రెడ్డి మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వంలా కాకుండా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా వైఎస్సార్ సీపీ ముం దుకు సాగుతుందన్నారు. నియోజకవర్గంలో సుమారు రూ.300 కోట్ల నిధులతో ఆర్అండ్‌బీ, పంచాయతీ రోడ్లు, నాడు-నేడు ద్వారా పాఠశాలలు, ప్రభుత్వ ఆసుపత్రులు, జల్‌జీవన్ మిషన్, నీటిపారుదల శాఖ లలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి చాలా వరకూ ప్రారంభించామన్నారు. వైఎస్సార్ సీపీ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కప్పల శ్రీధర్, కోఆప్షన్ సభ్యుడు జయపాల్, నాయకులు మెర్ల వెంకటేశ్వరరావు, పేర్చేర్ల కృష్ణంరాజు, ఈలి శ్రీరామచంద్రమూర్తి తదిత రులు పాల్గొన్నారు.

జగనన్న ప్రభుత్వంలో సుపరిపాలన



ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావును కలసిన రాజోలు తాలూకా యాదవ సంఘ సభ్యులు

రాజోలు: జగనన్న ప్రభుత్వంలో ప్రజలకు సుపరిపా లన అందుతుందని రాజోలు ఎమ్మెల్యే రాపాక వర ప్రసాదరావు అన్నారు. గురువారం పొన్నమండలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిం చారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ఎమ్మెల్యే వివరించారు. ఈ సందర్భంగా రాపాకకు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాన్ని ఓ కార్యకర్త బహూకరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని సంరక్షించేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్ర మాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టారన్నారు. జెడ్పీటీసీ మట్టా శైలజ, మాజీ ఎంపీపీ చేకూరి శింగరాజు, సర్పం చ్‌లు కుక్కల బేబికుమారి, నక్కా రామారావు, ఎంపీ టీసీ చెల్లింగి లక్ష్మీఈశ్వరి, సొసైటీ చైర్మన్ కడలి సత్యనా రాయణ, నాయకులు కంచర్ల శేఖర్, పైడిపర్తి రామా రావు తదితరులు పాల్గొన్నారు.

కేశవదాసుకు తగిన గుర్తింపు ఇద్దాం

మలికిపురం: అంతర్వేది ఆలయ చరిత్రలో కీలక పాత్రధారి అయిన మందపాటి కేశవదాసుకు తగిన గుర్తింపు ఇచ్చేలా కార్యాచరణ తీసుకుందామని రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు అన్నారు. రాజోలు తాలూకా శ్రీకృష్ణ యాదవ సంఘ సభ్యులు మలికిపురం మండలం కత్తిమండ గ్రామంలోని తన క్యాంప్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యేను గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. అంతర్వేదిలోని లక్ష్మీన రసింహస్వామి ఆలయ ప్రాంగణంలో మందపాటి కేశ వదాసు కాంస్య విగ్రహ ప్రతిష్ఠకు స్థలం కేటాయిం చాలని ఎమ్మెల్యేను వారు కోరారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. దీనికి ప్రభుత్వపరంగా చర్యలు తీసుకుంటానని వారికి హామీ ఇచ్చారు. సం ఘ నాయకులు మందపాటి సత్యనారాయణ, గుండు మేను నారాయణమూర్తి, కందుల విజయకుమార్, గుండుబోయిన కృష్ణ, ఎస్.శ్రీనివాస్ పాల్గొన్నారు.